### ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం:22

## ఆ దినమున మీరు తెలుసుకొందురు

### (At that Day ye shall known)

యోహాను 14-20

నేను నాతండ్రి యందును, మీరు నాయందును, నేను మీయందును ఉన్నామని ఆదినమున మీరెరుగుదురు.

లూకా 19-41-44. "నీవును ఈ నీదినమందైనను సమాధాన సంబంధమైన సంగతులను తెలిసికొనిన యెడల నీకెంతో మేలు".

ఎలాంటి దినము! ఎలాంటి సమయములో మనము జీవించుచున్నాము, దేవుని యొక్క ఈగొప్ప మర్మము సమాప్తమగుచున్నది, దైవత్వమును లోనికి తెచ్చుచున్నది, అది ఏమిటో చూపించుచున్నది. ఈ చిన్న చిన్న వాదములు ఆయనను ఈరీతిగా చేసినవి, ఒకరు ఆయనను ఆ రీతిగా చేశారు. మరొకరు ఆయనను ఆరీతిగా చేశారు. కాని దేవుని యొక్క దూత దిగివచ్చి, ఈవాదమున్నిటిని తెచ్చి, దానితో నుండి సత్యమును బయటకు లాగి, మనకు హాజరు పర్చినది. అది అక్కడే ఎంత పరిపూర్ణముగా యుండాలో అంత పరిపూర్ణముగాయున్నది. వేరే ఏ యితర మర్గములోనికి నీవు వెళ్ళలేవు. అది అక్కడేయున్నది. అదే ఆయనయైయున్నాడు. చూశారా, సర్పసంతానము, ఓ, ఈ భిన్నమైన సంతగతులన్నియు ప్రజల మధ్య ఎంతో మర్మముగా యున్నవి, చూశారా? ఏమిటిది? ఇది దేనికి గురుతైయున్నది? ఐక్యము చేయుచున్నది.

మలాకీ 4:5-6లో ఆయన ఏమి చెప్పియున్నాడు? పునరుద్ధరిస్తాను, అసలైన పెంతికోస్తు విశ్వాసమునకు తిరిగి పునరుద్ధరిస్తాను, ప్రజలను తిరిగి అదే పెంతికోస్తు వర్తమానములోనికి తీసుకొని వెళ్ళుట, అదే పెంతికోస్తు యొక్క ఋజువును చూపుట, అదే దేవుడు, అదే శక్తి, అదే ఉపదేశము, ప్రతిదీ ఖచిత్తముగా ఆరీతిగానే, అగ్ని స్థంబము యొక్క అదే ఋజువుతో, అదే అగ్నిస్థంబము పౌలును ఆ దమస్కు మార్గములో తాకినది, అదే ఇప్పుడు మన మద్యలో యున్నది, ఈదినమున ఆయన చేసిన అవే కార్యములను చేయుచున్నది. ఐక్యము చేయుచున్నది.

దేశములు ఐక్యమగుట మనము చూస్తున్నాము. ప్రపంచము ఐక్యమగుట మనము చూస్తాము. సంఘములు ఐక్యమగుట మనము చూస్తున్నాము. అలాగునే వధువు ఐక్యమగుట మనము చూస్తున్నాము. వాక్యముతో ఐక్యమగుట, ఎందుచేత? వాక్యము దేవుడైయున్నాడు. పెండ్లికుమారుడు వాక్యమైయున్నట్లుగా, మరియు వధువు, వాక్యము

వినువారుగా, వారు ఒక ఐక్యతలోనికి ఏకమగుచున్నారు. వారు ఒక వివాహము వలె ఐక్యమగుచున్నారు. చూశారా, వారు వివాహము కొరకు సిద్ధపడుచున్నారు, మరియు వారు ఒక్కటగుచున్నారు. వాక్యము నీవగుచున్నావు, నీవు వాక్యమగుచున్నావు. యేసు చెప్పాడు, "తండ్రీ అంతయూ నేనేనని, ఆ దినమున మీరు తెలుసుకొంటారు నేనంతా మీరైయున్నారు, మరియు మీరంతా నేనైయున్నాను. నేను, మీరు నాయందును, నేను ఈయందును ఉన్నామని ఆదినమున మీరు ఎరుగుదురు. (యోహాను 14:20) చూశారా? ఆదినమున, దాచబడియున్న దేవుని మర్మములు బయలుపర్చబడినవి. ఓ, అదంటే నాకు ఎంత ఇష్టమో.

ఇప్పుడు గమనించండి, దేవుడు తన్నుతాను తెలియపర్చుకొనుచున్నాడు. ప్రభుత్వము ద్వారా క్రైస్తవ్యమునకు శిష్యులుగా మనము వారిని మార్చవలసిన పనిలేదు, కాని అది దేవుడు క్రీస్తులో యున్నట్లుగా, అది ప్రత్యక్షత ద్వారా నీలోని క్రీస్తు. దేవుడు క్రీస్తులో యున్నట్లుగా, క్రీస్తు నీలోయున్నాడు. దేవుడు క్రీస్తులో ఏమిచేశాడో, నీలోని క్రీస్తు అదే చేయును. క్రీస్తులో ఎ ఏ సూచనలను దేవుడు చేశాడో, అదే నీలో క్రీస్తు చేయును. ఓ, అది సౌందర్యముగా లేదా? ఓ, మై, అది నాకిష్టము.

యేసు చెప్పాడు, ఆదినమున (అనగా అది ఈదినము), ఆదినమున (ఈ ప్రత్యక్షత తెలియపర్చబడిన దినమున), నేను తండ్రియందును, తండ్రి నాయందును, నేను మీయందును, మీరు నాయందును యున్నామని మీరు ఎరుగుదురు. (ఆ ప్రత్యక్షత బయలుపర్చబడినపుడు) ఆదినము, నేనును నాతండ్రియు ఒక్కటైయున్నామని మీరు ఎరుగుదురు. నేను తండ్రియందును, తండ్రి నాయందును యున్నాడు. తరువాత ప్రత్యక్షత ముందుకు వచ్చినపుడు, అప్పుడు అది వున్నారు. నేను మీయందును, మీరు నాయందును

నోవహు దినమున ప్రజలు ఓడలోనికి వెళ్ళని కారణమేమనగా, వారు వర్తమానమునుగాని, వర్తమానికునిగాని ఎన్నడూ గుర్తించియుండలేదు. అకారణమును బట్టియే వారు నశించిరి, కారణము వారు జీవించుచున్న ఘడియను వారు గుర్తించియుండలేదు. ఆయన వాగ్దానము చేసినట్లుగా, దేవుడు పాపమును శిక్షిస్తాడని వారు గుర్తించియుండలేదు. భూమిమీద నుండి ఆయన మానవావళి నాశనము చేయును. ఆయన దానిని వాగ్దానము చేసియున్నాడు. ఆయన దానిని గ్రహించాడు (ఆది 6:8), మరియు అప్పటి వలె ఆయన ఇప్పుడును దానిని గ్రహించియునన్నాడు.

కాని ప్రజలు నోవహుపట్ల దయగా యుండుటకు బదులుగా... అతడు ఒక క్రూరమైన మనిషిగా పరిగణించబడ్డాడు. వారు ఆయనను ఒక ప్రవక్తగా నమ్మలేదు. మీకు తెలుసా, "యేసు తానే స్వయముగా మనకు చెప్పాడు, నోవహు దినములలో వారు అతనిని ఎలా ఎగతాళి చేశారో, ఎలా తమాషాగా మాట్లాడారో, వారు అతనిని పిచ్చివాడని, మరేదేదో అని పిలిచారు. అయితే వారు వారి ఘడియను గుర్తించియుండలేదు.

ఆగురుతును వారు గుర్తించియుందలేదు.వర్తమానమును వారు గుర్తించియుండలేదు. వర్తమానమును వారు గుర్తించియుండలేదు. వర్తమానికుని వారు గుర్తించియుండలేదు. కాని వారిమధ్య నుండి త్రోసివేసి, ఆయనను చూసినవ్వారు యేసు అన్నాడు, "నోవహు దినములలో జరిగినట్లు... (మత్తయి 2437-39, 1726-27).

ఇశ్రాయేలు ఆమెయొక్క భూమిలో యున్నది. మరియు ప్రతిదీ ఇప్పుడు సిద్ధపర్చ బడుచున్నది, మరియు వర్తమానము పరిపూర్ణముగా లోనికి కదులు చున్నది, సోదరుడా, ఏదినమున మనము జీవించుచున్నాము? మనము ఎక్కడ యున్నాము?..

వారు ఆదినమును ఎరుగలేదు. వారు ఎరుగలేదు. ఆ కారణముచేతనే వారు దానిని కోల్పోయారు, కారణము వారు దానిని గుర్తించియుండలేదు. ఈదినమున ప్రజలు వున్నట్లుగా వారును ఆదినమునయున్నారు. శాస్త్రీయ ఋజువుల చేత గ్రుడ్డివారైనారు. విద్యా ప్రణాళికల సెమినరీల ద్వారా గ్రుడ్డివారైనారు. అవన్నియు ఆదినమున వారిని గ్రుడ్డివారిగా చేసినవి, ఈదినమున మరలా అదే చేయుచున్నది. అదే మరలా వారిని గ్రుడ్డివారిగా చేసినది. వర్తమానము మరియు వర్తమానికుని యొక్క సామాన్యత కూడా వారిని గ్రుడ్డివారినిగా చేసినది.

ఇప్పుడు సంఘము ఆ స్థితిలోనికే వెళ్ళిపోవుచున్నదని నేను తలస్తాను. దేవుడు బైబిలులో వాగ్దానము చేసిన ప్రతి వరమును మనముందు కుదిపివేసియున్నాడు. అయితే మనము ఇంకనూ దేనికొరకో ఎదురు చూస్తున్నట్లుగా, ఆకాశములోనికి తేరిచూచుచున్నాము. వారు జీవించుచున్న ఘడియను చూచుటలో తప్పిపోవుట, సంఘము యొక్క ఆత్మసంబంధమైన స్థితి మనకు కబడుచున్నది. ఏదో ఒక విధమైన అనుభూతి కొరకు, భవిష్యత్లో జరుగబోవుదాని కొరకు వారు ఎదరురుచూస్తునన్నారు. మానవుడు నిరంతరము దానిని చేయుచున్నాడు. దేవుడు ఏమి చేసియున్నాడో దానికొరకు అతడు దేవుని స్తుతిస్తాడు, మరియు ఆయన భవిష్యత్లో చేయబోవు దానికొరకు దేవుని స్తుతిస్తాడు, కాని ఇప్పుడు ఆయన చేయుచున్నదానిని మర్చిపోవుచున్నాడు. మనము జీవించుచున్న ఘడియను చూచుటలో మీరు తప్పిపోయారు.

ఆ ఘడియ ఏమైయున్నదో, మెస్సీయా తప్పక ఎలాయుంటాడో, దానినే గ్రీకులు తెలుసుకొనగోరారు (యోహాను 12:20-26). లేఖనాలలో ఒక భాగము, అదినము కొరకు బయలుపర్చబడినది, ఆమెస్సీయా దానిని నెరవేర్చినట్లయితే అది ఋజువైయున్నది. ఆఘడియకు నిరూపణచేయడిన వాక్యమే ఋజువైయున్నది, అతడు ఆత్మయొక్క ఫలములను కలిగియుండవలెనని కాదు, ఆయన న్యాయస్థానములలో, పరిసయ్యులు లేక సద్దూకయ్యుల సంస్థలలో ఒక న్యాయవాదిగా ఉండవలసిన పనిలేదు. ఆయన ఆఘడియకు వాగ్దానము చేయబడిన వాక్యము యొక్క నిరూపణయైయున్నాడు.

ఆత్మయొక్క ఫలము ఏమైయున్నదో మీరు చూడగోరుచున్నారా? ఒక నిర్ణీతమైన ఘడియకొరకు బైబిలు ఏమిని వాగ్దానము చేసియున్నదో గమనించుము, తరువాత అది

ఎక్కడా ఇప్పుడు ఉజ్జీవజము లేదు. ప్రతి ఒక్కరూ సణుగుకొనుచున్నాడు. సేవకులు కేకలు వేయుచున్నారు. మన సంఘమునకు వచ్చుచున్న ఒక విశేషమైన పత్రికను నేను చదువుచున్నాను, అది చాలా చక్కని పత్రిక, దాని సంపాదకుడు నాకు తెలుసు, ఆప్రజలను నేను ఎరుగుదును. వారు దైవభక్తి గల ప్రజలు చాలా చక్కనివారు, వారే, "ప్రభువు యొక్క ఆగమనదూత" ను ప్రచారముచేయుచున్న సహో? మరియు సహోదరి మూర్, సువార్త పొలములో యున్న పత్రికలలో అది ఒక శ్రేష్టమైనది, "క్రీస్తుయొక్క ఆగమనదూత (%ఎముతీశ్రీస ూట ఎఱం జశీఎఱఅస్త్ర%). వారు కనీసము ఉపవాసమునుండి ప్రార్థించి, ఉపవాసమునుండి ప్రార్థించనిదే వారు ఏదియు ముద్రించరు. బూరను ఊదుట. దానిని పొందండి..." మీలో ఎంతమంది దానిని చదువుచున్నారు? మీకు తెలుసు, మీరు ఎల్లప్పుడు దానిని చూస్తున్నారు. "ఉపవాసముందండి, ప్రార్థించండి, "ఉపవాసముందండి, ప్రార్థించండి" ! మీరు వినేదంతా అంతమట్టుకే. ఉపవాసముండండి, ప్రార్థించండి. ఒక గొప్ప దినము బ్రద్దలగుటను మనము చూడబోవుచున్నాము. గొప్ప కార్యములు జరుగబోవుచున్నవి. మీరందరూ ప్రార్థించండి. ప్రార్థించండి, ఇంకా ఆలస్యము కాలేదు".

ఒక గొప్ప మేళ్ళలుపును వారు కోరుచున్నారు. ఒక మేళ్ళలుపు ఉండునని వారు కేకలు వేయుచున్నారు. వారు మంచిప్రజలు. ఏమిటది? వారు ఏమిచేశారు? వధువు యొక్క మేక్కలుపును వారు గుర్తించియుండలేదు, చూశారా? ఒక క్రైస్తవునిగా వరు ఈఘడియయొక్క 'ఈడ్చును గుర్తించియున్నారు, కాని ఏమిజరిగియున్నదో వారు గుర్తించియుండలేదు. అదే వారిని ఆరీతిగా భావించునట్లుచేయుచున్నది. ఏదో జరుగవలసియున్నదని వారికి తెలుసు, కాని (చూడండి), అది ఎప్పుడో భవిష్యత్లో జరుగబోవుచున్నదని వారు ఎదురుచూస్తున్నారు. అది నీప్రక్కనే ఇది వరకే జరిగియున్నది..

గతించిన రోజులలో వారు అదేచేసియున్నారు. మెస్సీయ వస్తున్నాడని వారు నమ్మియున్నారు. ఆయన మొదటి రాకడను సూచిస్తూ ఒకవ్యక్తి వస్తాడని వారు నమ్మియున్నారు. కాని అది తిన్నగా వారి మీదనే యున్నది, కాని వారు ఎరుగలేదు. వారు దానిని గుర్తించలేదు. మెస్సీయాకు ముందుగా ఆయన రాకడను సూచించే దూతవస్తాడని వారు నమ్మియున్నారు. (యోహాను 3:1-6). వారు అతని తలసరికి వారి మెస్సీయాను చంపిరి. వారు గ్రుడ్డివారుగా చేయబడతారని ప్రవచించబడియున్నది. హూషియా ఆరీతిగా చెప్పాడు.

యేసు పరిపూర్ణమైన యుగమును, పరిపూర్ణముగా జీవించుచునేన్న దేవునికి, ఆయన వియోచించినవారిని తండ్రికి అప్పగించును. అది నిజమేనా? వారు తండ్రియైన దేవుని వైపు, మనివైపుకాదు, ఆత్మవైపుతిరుగుదురు (1 కొలస్సీ 15:22-24), దేవునికి సంబందించిన "సమస్తమంచినతము ప్రోగుచేయబడుతుంది. మరియు మంచితనములో... ఇప్పుడు మంచి నుండి వంకరచేయబడిన ప్రతిదీ చెడుగైయున్నది, అది సాతాను యొక్క రాజ్యము. సమస్తము మంచియు దేవునికి చెందినది. సమస్త చెడుగు సాతానుకు సంబంధించినది...

దేవుడు, యేసుక్రీస్తు అను మనిషిలో పదార్థముగా మారినపుడు, అది ఆయన కుమారుడు (1 తిమోతి 3:16), మిగిలిన కుమారులను తెచ్చుటకు ఈకుమారుడు ప్రాణము పెట్టియున్నాడు. అట్లు దేవుడు సర్వములో సర్వముగా పనిచేయుచూ, తాకగలుగువాడైనాడు. "నేను నాతండ్రియందును, మీరు నాయందును, నేను మీయందును ఉన్నామని ఆదినమున మీరు ఎరుగుదురు".

ఇప్పుడు స్నేహితులారా, ఏదో ఒక విధమైన మనస్తత్వ శాస్త్రము నుండి నేను దీనిని మీకు చెప్పుట లేదు. మీ అందరికి తెలుసు. ఎన్నో సంవత్సరాలుగా నేను దయ్యములను వెళ్ళగొట్టుచుంటిని, నీవు కేవలము దానిని ఎరిగియున్నట్లయితే, రాత్రి కూటములు ముగించబడిన వెంటనే, కొన్నిసార్లు ఏమి జరుగుతుందో తెలుసా, మీకు తెలియదు, గుర్తుంచుకో, నీవు బహుగా ఎరిగి యుండవలసినది. కేవలము ఏదో అక్కడ నిలబడి ముందుకు వెళ్ళవద్దు, కారణము, దాని వలన ఏమి ప్రయోజనము లేదు. నిజానికి ఒక దయ్యము నీకు లోబడవలసియున్నచో వాడు దానిని గుర్తిస్తాడు. నీవు ఎంతో బిగ్గరగా కేకలు వేశావు అని కాదు, నీవు ఎంతో నూనెను తలమీద రాసినావని కాదు, దానికి ఆధారమైన దానినే వాడు. అక్కడ గుర్తిస్తాడు. అది సత్యమైయున్నది. (మార్కు 6:12-13).

ఇది భయంకరమైన దినము, ప్రజలు అంతటా చెదరగొట్టబడియున్నారు. కొన్ని వారముల క్రితము నేను ఒక పెద్ద గుదారము క్రింద నిలబడి యున్నాను. అక్కడ ఒక వ్యక్తి తాను దయ్యములను వెళ్ళగొడతానని చెప్పాడు. దాని గురించి నాకు సందేహము లేదు. కాని దురాత్మలు, క్రూరమైన, భిన్నమైన జీవితాలు జీవించేవారి ద్వారా వెళ్ళగొట్టబడవు. ఈ లోకములోని అతి శక్తి వంతమైన ఆయుధము ప్రేమయే.

నీలోపల ఒక బాటయున్నది, ఆదాము, హవ్వలు మొదలు కొని ప్రతి మనిషిని దేవుడు ఆబాట అనే స్థలమునొద్దనే యుంచాడు. అదే స్వీయ చిత్తము, నీవు జీవించటమా లేక చనిపోవటమా! ఏదో ఒకటి నీవు కోర్టుకోవాలి. అదే, నీవు స్వేచ్ఛాయుతమైన నైతిక బాధ్యతపై వుంచబడ్డావు. నీవు ఏ ఆత్మను నీలో జయించనిస్తావో, ఆ ఆత్మ యొక్క ఫలములను నీవు ఫలిస్తావు. నీలోపల వున్నదాని ద్వారా నీ జీవితము పెత్తనము చేయబడుతుంది. చాలామంది బయటవున్న పంచేంద్రియములపై ఆధారపడతారు. వారు మంచివారే, నాకేమియు వ్యతిరేఖత లేదు, కాని వారు 6వ జ్ఞానేంద్రియమైన విశ్వాసముతో సమ్మతిస్తే మంచిది. ఈ ఆత్మ రెండు విధములుగా వున్నది. వాటిలో ఒకటి దేవుని ఆత్మ, మరొకటి దయ్యపు ఆత్మ, నీవు ఒకేసారి యిద్దరు యజమానులను సేవించలేవు (మత్తయి 6:24). నీవు సంపూర్ణముగా దీనికైనా, లేక మరొక దానికైనా లంగుతావు. నీలో దేవుని ఆత్మ వున్నట్లయితే (రోమా 8:9), నీవు విశ్వాసమును కలిగియున్నావు, మరియు దేవుడు వ్రాసిన ప్రతిమాటను నీవు నమ్ముతావు, ఆమెన్.

=వటవతీవతిఅఽవం:

1. కాలము మరియు సూచన యొక్క వికృత, పేరా 103–105
2. క్రీస్తు దేవుడు బయలు పరచిన మర్మము. పేజి 65
3. నీ దినమును, దాని వర్తమానము గుర్తించుట. పేజి 88–90
4. అయ్యా, మేము యేసును చూచెదము. (64–0304)